- మాజీ అగ్నివీర్లకు 10% రిజర్వేషన్లు
- పాల కల్తీని ఆవిరితో గుర్తించొచ్చు!
- మన దేశీ స్పేస్‌స్టేషన్.. బీఏఎస్
- కేంద్రంపై మళ్లీ రైతుల పోరుబాట
- నీట్‌పై విచారణ జూలై 18కి వాయిదా

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

శుక్రవారం FRIDAY 12.7.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 37 ‖ వెల (Price) రూ.6.50

షష్ఠి

శుక్రవారం, సూర్యోదయం: 5-49, సూర్యాస్తమయం: 6-54. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం శుక్ల పక్షం తిథి: షష్ఠి పగలు 12-32 వరకు, తదుపరి సప్తమి. నక్షత్రం: ఉత్తరఫల్గుణి సాయంత్రం 4-09 వరకు, తదుపరి హస్త. వర్జ్యం: రాత్రి 1-38 నుంచి రాత్రి 3-27 వరకు. రాహుకాలం: ఉదయం 10-43 నుంచి ఉదయం 12-21 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-26 నుంచి ఉదయం 9-18 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-47 నుంచి పగలు 1-40 వరకు. అమృతకాలం: ఉదయం 8-01 నుంచి ఉదయం 9-49 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




## ప్రశ్నించినందుకు వేధింపులు

# గిరిజనుడిపై దౌర్జన్యం

- కాంగ్రెస్ ఎమ్మెల్యేను నిలదీస్తూ పోస్టులు పెట్టాడని ఎస్సై జులుం
- తొర్రూరు ఠాణాకు పిలిపించి తీవ్రంగా కొట్టి బెదిరింపులు
- ఎమ్మెల్యే పీఏ ప్రోద్బలంతోనే కొట్టారు: బాధితుడు సురేశ్
- 50 ఏండ్లు కాంగ్రెస్ జెండామోసిన ఫలితమిదని ఆవేదన › 5
- పోలీసుల తీరును తప్పపట్టిన కేటీఆర్.. డీజీపీకి వినతి
- విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి: హరీశ్‌రావు
- ఎస్సై, ఎమ్మెల్యే పీఏపై అట్రాసిటీ కేసుపెట్టాలి: ఎల్‌హెచ్‌పీఎస్




## కాంగ్రెస్ నేత బెదిరింపులు

# రైతు ఆత్మహత్యాయత్నం

- భూమి విషయంలో కాంగ్రెస్ నాయకుడి దౌర్జన్యకాండ
- మితిమీరిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే అనుచరుడి అరాచకం
- రైతు పొలానికి దారి ఇచ్చేందుకూ 20 లక్షలు డిమాండ్!
- వేధింపులు తాళ లేక పురుగులమందు తాగిన కిష్టయ్య
- గాంధీ దవాఖానకు తరలింపు.. రైతు పరిస్థితి విషమం
- భూమిని గుంజుకోవాలని చూస్తున్నారు: భార్య కనకవ్వ
- ప్రభుత్వం తమదేనంటూ వేధిస్తున్నారని ఆరోపణ › 2

# భూమి చెర.. బాంచెన్ దొర!

- భూముల కోసం సర్కారీ దొరల ముంగిట సాగిలా
- హైదరాబాద్ శివారు ఎమ్మెల్యేకు తీరని భూదాహం
- రైతులను బెదిరించి, అడ్డగోలుగా భూముల చెర
- దళితులకు చెందిన అసైన్డ్ భూములకూ ఎసరు
- కేసీఆర్ హయాంలో పారని ప్రజాప్రతినిధి పాచిక
- భూముల రెగ్యులరైజేషన్‌కు గత సర్కార్ ససేమిరా
- ఇప్పుడు ఆ భూముల కోసమే పార్టీ మార్పు?
- భూతర్పణకు పచ్చజెండా ఊపిన రేవంత్ సర్కార్?




# BBB

## భూములు.. బిల్లులు.. బ్లాక్ మెయిల్

**ఫిరాయింపులకు ఫార్ములా ఇదీ!**

- బీఆర్‌ఎస్ నేతలపై కాంగ్రెస్ ప్రయోగం
- తప్పనిసరి పరిస్థితుల్లో నేతల కప్పదాటు
- ఇందుకోసం ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు!

అరాచకీయమే రాజకీయమైనప్పుడు అధికారమే అంతిమలక్ష్యం అవుతుంది. భూమిపై మోహం భూతమై వెంటాడుతున్నప్పుడు ప్రభుత్వ ప్రాపకమే పరమావధి అవుతుంది. ఇప్పుడదే జరుగుతున్నది. నగర శివార్ల నుంచి గెలిచిన ఒక బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేకు... ఇప్పుడు గెలిపించిన ప్రజల కన్నా, వారి అభిమతం కన్నా, టికెట్ ఇచ్చిన పార్టీ కన్నా, రాజకీయ నిబద్ధత కన్నా భూదందానే ప్రధానమైపోయింది. ఏండ్లుగా చెరబట్టిన వందల ఎకరాల భూమిని పూర్తిగా చేజిక్కించుకోవాలంటే సర్కారీ పార్టీలో చేరడమే సరళ మార్గమైంది.

పదేండ్లు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేగా ఉన్నా కేసీఆర్ ప్రభుత్వంలో ఇంచు కూడా ముందుకుసాగని ఆట.. ఆ నేతకు కాంగ్రెస్‌లో చేరితే భూమేత మేయవచ్చనే ఆఫర్ దక్కింది. ఇంకేముంది కండువా కప్పుకునేందుకు మెడ వంగిపోయింది. కేసీఆర్ సర్కారులో సాధ్యం కానిదాన్ని ఇప్పుడు సుసాధ్యం చేసుకోవచ్చన్న ఆశ సర్కారీ దొరల ముందు సాగిలపడేలా చేస్తున్నది. తెలంగాణలో ఫిరాయింపుల కోసం త్రీ-బీ (బీబీబీ) ఫార్ములా నడుస్తున్నది. అయితే భూములు, లేదంటే బిల్లులు, కాదంటే బ్లాక్ మెయిలింగ్! ఎమ్మెల్యేలను లొంగదీసుకోవడానికి ఇదీ లెక్క! 'చెరబట్టిన భూములు నీకేఉండాల్నా? పెండింగ్ బిల్లులు విడుదల కావాల్నా? కేసులు పెట్టకుండా ఆగాల్నా? అయితే గోడదూకు! మా పార్టీలో చేరు! కండువా కప్పుకో!' ఇప్పుడిదే ఆఫర్.. ఫిరాయింపులకు తెర లేపుతున్నది. గత్తర లేపుతున్నది!

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, జూలై 11 (నమస్తే తెలంగాణ)/మణికొండ: శంషాబాద్ మండలం సుల్తాన్‌పల్లిలో 75 మంది రైతులు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న దాదాపు 200 ఎకరాలకు పైగా భూములు ఒక మాజీ ఎంపీ తనవంటూ డాక్యుమెంట్లు చూపారు. ఉమ్మడి రాష్ట్రంలోనే ఈ వివాదం న్యాయస్థానానికి వెళ్లింది. ఆపై ఒక ప్రజాప్రతినిధి రంగప్రవేశం చేసి ఇరువైపులా రాజీ కుదిర్చి ఆ భూములను ఒక ప్రైవేటు కంపెనీకి అప్పగించే ప్రయత్నం చేసి భారీగా లాభపడ్డారు. కేసీఆర్ హయాంలో ఈ జాగీర్దారీ భూములపై ప్రభుత్వాధికారులు న్యాయస్థానంలో పోరాటం చేశారు. దీంతో ఈ భూములపై 'వివాదం కోర్టులో ఉన్నది' అని ధరణిలో నమోదు చేసి మ్యుటేషన్లు నిలిపివేశారు. ఫలితంగా సదరు ప్రజాప్రతినిధి పాచిక పారలేదు. శంషాబాద్‌లో జాతీయ రహదారిని ఆనుకుని సర్వే నంబరు 720 నుంచి 730 వరకు సుమారు 181 ఎకరాల హెచ్‌ఎండీఏ భూములు ఉన్నాయి. దీనిపై కన్నేసిన సదరు ప్రజాప్రతినిధి అల్లుడు కొందరిని రంగంలోకి దింపి ఆ భూములను కొట్టేసేందుకు విశ్వ ప్రయత్నం చేశారు. కానీ, కేసీఆర్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు › 2వ పేజీలో

హైదరాబాద్, జూలై 11 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో జరుగుతున్న పార్టీ ఫిరాయింపులకు సంబంధించి ఇటీవలే పార్టీ మారిన ఓ ఎమ్మెల్యే చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశం అవుతున్నాయి. తనకు ఎదురైన అనుభవాన్ని సదరు ఎమ్మెల్యే కనిపించిన వారందరితో చెప్పి ఆవేదన వ్యక్తం చేస్తున్నట్టు తెలిసింది. చేసిన పనులకు బిల్లులు కావాలంటే కాంగ్రెస్ కండువా కప్పుకోవాల్సిందేనని, లేదంటే బిల్లులను మర్చిపోవాల్సిందేనని ప్రభుత్వ పెద్ద ఒకరు హుకుం జారీచేశారట. ఉత్తర తెలంగాణకు చెందిన ఒక ఎమ్మెల్యే వియ్యంకుడి బిల్లుల చెల్లింపుల విషయంలో ఇలా బెదిరించినట్టు తెలిసింది. ఇంకా బీఆర్‌ఎస్‌లోనే కొనసాగుతాం అంటే మీ ఇష్టమని తేల్చి చెప్పడంతో సదరు ఎమ్మెల్యే రాత్రికి రాత్రే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారని ప్రచారం జరుగుతున్నది. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ వర్గాల్లో ఇప్పుడిది హాట్ టాపిక్‌గా మారింది. 'నువ్వు నా సొంత జిల్లా మనిషివి. నేను ఇక్కడ ఉండగా నువ్వు అక్కడ ఉంటే ప్రయోజనం ఏమిటి? నేను తలచుకుంటే కాలు తీసి కాలు కదపలేవు. రాజకీయాలు చేయాలంటే ఇటు రావాల్సిందే. లేదంటే దందా బంద్' అని ఫత్వా జారీ కావడంతో అనేక తర్జనభర్జనలు పడి చివరికి పార్టీ మారాల్సిన అనివార్యత నెలకొనడంతో మరో నేత బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో › 2వ పేజీలో



# గుండె లయ వినాలయా..!

**గుండెపోటుకు నెల ముందే 6 సంకేతాలు**


**అమెరికన్ హార్ట్ అసోసియేషన్ వెల్లడి**

ఆహారపుటలవాట్లు, జీవనశైలిలో వచ్చిన మార్పులతో నేటి కాలంలో గుండెజబ్బులు ఎక్కువయ్యాయి. భారత్‌లో ఏటా గుండె పోటుతో 30 వేల మంది మరణిస్తున్నట్టు నివేదికలు చెబుతున్నాయి. గుండెపోటును ముందస్తుగా గుర్తించకపోవడంతోనే మరణాలరేటు ఎక్కువవుతున్నట్టు వైద్యనిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో గుండెపోటు వచ్చే ప్రమాదాన్ని శరీరంలో వచ్చే ఆరు మార్పులతో నెల ముందుగానే పసిగట్టవచ్చని 'అమెరికన్ హార్ట్ అసోసియేషన్' తాజాగా వెల్లడించింది. ఆ సంకేతాలను అర్థం చేసుకుని మసలుకుంటే ప్రమాదాన్ని ముందుగానే నివారించవచ్చని నిపుణులు చెప్తున్నారు. › 8

# పగలబడి నవ్వండి

- గట్టిగా నవ్వితే గుండె సమస్యలు దూరం.. 'లాఫర్ స్టడీ' వెల్లడి › 8
- కడుపుబ్బా నవ్వితే చురుగ్గా రక్త ప్రసరణ, మానసిక ప్రశాంతత
- రోజులో ఒక్కసారైనా పొట్ట చెక్కలవ్వాలి.. జపాన్‌లో కొత్త రూల్

## ఆత్మహత్యల భారతం



ప్రపంచంలో ఎక్కువ బలవన్మరణాలు మనదేశంలోనే › 8

2022లో 1.71 లక్షల మంది ఆత్మహత్య

## రాష్ట్రంలో నిలిచిన రిజిస్ట్రేషన్లు

ఈ-కేవైసీ సమస్యలతో అంతరాయం › 6

క్రయవిక్రయాలకు విఘాతం

## ఫేక్ ఫోన్‌పేతో పేమెంట్ మోసం

వ్యాపారులే లక్ష్యంగా చీటింగ్

నిర్మల్‌లో నలుగురు యువకుల అరెస్ట్ › 2


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| | | |
|---|---|---|
| 12 Eggs Retail Rate ₹70 | Ex Farm Live Bird kg 105 | Dressed with Skin kg 184 |
| | Retail Live Bird kg 127 | Skin Less kg 210 |

Conditions Apply

Issued in the interest of consumers




నిరుద్యోగుల పోరాటంపై ప్రభుత్వ దమనకాండ, పోలీసుల దౌర్జన్యం నేపథ్యంలో గురువారం బీఆర్‌ఎస్వీ నాయకులతో సమావేశమైన బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

# డీఎస్సీ వాయిదాకు ఢిల్లీకి నిరుద్యోగులు

- అయినా మొండిగానే రాష్ట్ర సర్కారు
- వెబ్‌సైట్‌లో హాల్ టికెట్లు
- 18 నుంచి ఆగస్టు 5 వరకు పరీక్షలు

హైదరాబాద్, జూలై 11 (నమస్తే తెలంగాణ): డీఎస్సీని వాయిదా వేయాలంటూ నిరుద్యోగులు చేస్తున్న ధర్నాలు, ఆందోళనలను ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో మొండిగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం మెడలు వచ్చేందుకు 'చలో ఢిల్లీ'కి నిరుద్యోగులు పిలుపునిచ్చారు. అక్కడ రాహుల్‌గాంధీని కలిసి సమస్యలు వివరించి, వాయిదా కోరాలని నిర్ణయించారు. వారు ఆ పనిలో ఉండగానే రాష్ట్ర ప్రభుత్వం నిశ్శబ్దంగా డీఎస్సీ హాల్‌టికెట్లను వెబ్‌సైట్‌లో పెట్టేసింది. ఈ నెల 18 నుంచి ఆగస్టు 5 వరకు ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించనున్నామని, అభ్యర్థులు హాల్ టికెట్లను డౌన్‌లోడ్ › 3వ పేజీలో

## వెంచర్ల రైతుబంధు

# వాపస్



- మేడ్చల్ జిల్లాలో రైతుకు నోటీసులిచ్చేందుకు రంగం సిద్ధం
- వెంచర్ చేసిన భూమికి 16 లక్షలు పొందినట్టు నిర్ధారణ
- ఆ మొత్తాన్ని రికవరీ చేసే పనిలో రెవెన్యూ యంత్రాంగం
- రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయేతర భూములపై ప్రభుత్వం సర్వే
- సాగులోలేని భూములకు 25 వేల కోట్లు ఇచ్చినట్టు గుర్తింపు
- రాష్ట్రవ్యాప్తంగా రైతుల నుంచి రివకరీ ఉంటుందా?
- రైతుబంధు వెనక్కి తీసుకునే చర్యలతో రైతుల్లో ఆందోళన

హైదరాబాద్/మేడ్చల్, జూలై 11(నమస్తే తెలంగాణ): వ్యవసాయేతర భూములకు గతంలో రైతుబంధు పథకం కింద అందజేసిన పెట్టుబడి సాయాన్ని వాపస్ తీసుకునేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధమవుతున్నది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారం గ్రామానికి చెందిన రైతు మోత్కుపల్లి యాదగిరిరెడ్డికి గతంలో అందజేసిన రైతుబంధును వాపస్ ఇవ్వాలంటూ నోటీసులు జారీ చేసేందుకు రెవెన్యూ అధికారులు సిద్ధమవుతున్నారు. జిల్లా కలెక్టర్ అనుమతితో రెండు రోజుల్లో ఆయనకు నోటీసులు ఇవ్వనున్నట్టు ఘట్‌కేసర్ తహసీల్దార్ రజిని తెలిపారు. పోచారం గ్రామానికి చెందిన రైతు › 6వ పేజీలో

# విద్యార్థినులను కొరికిన ఎలుకలు

**మెదక్ జిల్లా రామాయంపేట గురుకులంలో ఘటన**



కాలికి ఎలుక కరిచినట్టు చూపిస్తున్న విద్యార్థిని

రామాయంపేట, జూలై 11 : మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్‌లో ఎలుకల దాడిలో 12 మంది విద్యార్థినులు గాయపడ్డారు. రామాయంపేటలోని కాళ్లగడ్డ వద్ద ఉన్న గురుకుల పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థినులు వసతి గృహంలో ఎలుకల › 2వ పేజీలో

## తెల్లవార్లూ బదిలీల కౌన్సెలింగ్

షెడ్యూల్‌లో ఒకటి.. కొనసాగుతున్నది మరొకటి

ఇదీ సోషల్ వెల్ఫేర్ గురుకుల సొసైటీ తీరు › 6

## 'వైద్య' బదిలీలు ఆగమాగం

డీపీహెచ్ కార్యాలయం ముందు నర్సుల ఆందోళన

సీనియార్టీ జాబితాలో తప్పులంటూ విమర్శలు › 6

# అదానీకి అప్పగిస్తే ఒప్పుకోం

- ఒక్క సర్కిల్, ఫీడర్‌ను ప్రైవేటుకిచ్చినా సహించం
- అదానీకిచ్చేందుకు దావోస్‌లో రేవంత్ ఒప్పందం
- విద్యుత్తు ఉద్యోగులను ఏం చేయాలనుకున్నరు?
- కరెంట్ బిల్లుల వసూలుపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి
- రక్షణ కల్పిస్తే ఎంతటి వారికైనా నోటీసులిస్తాం
- టీఎస్‌యూఈఈయూ కార్మికుల స్పష్టీకరణ
- ఎస్పీడీసీఎల్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా




మింట్‌కాంపౌండ్‌లోని ఎస్పీడీసీఎల్ ఆఫీసు ముందు కార్మికుల ధర్నా

హైదరాబాద్, జూలై 11 (నమస్తే తెలంగాణ)/సిటీబ్యూరో: హైదరాబాద్ సౌత్ సర్కిల్‌లో విద్యుత్తు బిల్లుల వసూలును అదానీ గ్రూప్‌కు ఇస్తున్నట్టు వస్తున్న వార్తలపై తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ భగ్గుమన్నది. సౌత్ సర్కిల్‌నేకాదు రాష్ట్రంలో ఏ ఒక్క సర్కిల్, ఫీడర్, కంపెనీలను ప్రైవేటు సంస్థలకు ఇవ్వొద్దని డిమాండ్ చేసింది. ఈ విధానాలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం హైదరాబాద్ మింట్‌కాంపౌండ్‌లోని టీఎస్‌ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించింది. బిల్లుల వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బిల్లులకు వెళ్లిన విద్యుత్తు ఉద్యోగులపై దాడులకు పాల్పడితే › 2వ పేజీలో

# పన్నులు పిండండి.. ఆదాయం పెంచండి

**పన్ను వసూళ్లపై అధికారులు కఠినంగా వ్యవహరించాలి**

**మంత్లీ టార్గెట్లు పెట్టుకోండి..ఇకపై ప్రతి నెలా సమీక్షిస్తా: సీఎం**



- ఈ ఏడాది ఆదాయం ఆశాజనకంగా లేదు
- జీఎస్టీ రాబడిని పెంచే మార్గాలు వెతకండి › 2
- మద్యం అక్రమ సరఫరాకు అడ్డుకట్టపడాలి
- ఆదాయ వనరులు, పన్ను వసూళ్లపై నజర్
- ఏవియేషన్ ఇంధన పన్ను సవరణపై యోచన
- మంత్రులు, అధికారులతో సమీక్షలో రేవంత్
- తగిన ఆదాయం రావడం లేదని అసంతృప్తి



# నల్లనేలలో ఎర్ర చట్టం!

## సింగరేణి కార్మికులకు ఎల్లో, రెడ్ వార్నింగ్

- కొత్త సర్క్యులర్ తెచ్చిన యాజమాన్యం
- సంఘాలతో చర్చించకుండానే అమలు
- నేరుగా కార్మికుల సెల్‌ఫోన్‌లకు మెసేజ్‌లు
- సంజాయిషీకి అవకాశమే ఇవ్వని సంస్థ
- భూపాలపల్లిలో 34 మందికి కార్డులు జారీ
- భయాందోళనలో బొగ్గు గని కార్మికులు

సింగరేణిలో మళ్లీ పాత రోజులు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఆందోళనలపై ఉక్కుపాదం మోపుతున్న యాజమాన్యం ఇప్పుడు మరో కార్మిక వ్యతిరేక చట్టాన్ని తీసుకువచ్చింది. ఎల్లో, రెడ్ కార్డ్ మెసేజ్‌లతో సింగరేణి కార్మికులపై వేధింపులకు దిగుతున్నది. › 3